క్లుప్తంగా

నేడు పాలేరులో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గంలో మంగళవారం జరగనున్న ప్రజాపాలన గ్రామ సభలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం మంగళగూడెం, తిరుమలాయపాలెంలో జరిగే ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొంటారు. అనంతరం రూరల్ మండలం మద్దులపల్లిలో మార్కెట్ యార్డు నిర్మాణం, జేఎన్‌టీయూ కళాశాల స్థలాలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం నేలకొండపల్లి మండలం మంగాపురంతండా, కూసుమంచి మండలం ముత్యాలగూడెంలలో ప్రజాపాలనలో పాల్గొంటారని తెలిపారు.

ఇస్రోకు అభినందనలు

ఖమ్మంమయూరిసెంటర్: పీఎస్‌ఎల్‌వి–సీ58 రాకెట్‌ను ఇస్రో నింగిలోకి విజయవంతంగా ప్రయోగించడంపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం శాస్త్రవేత్తలకు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఎక్స్‌రే మూలాలను అన్వేషించడమే ప్రధాన లక్ష్యంగా ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడం అభినందనీయమని, ఈ ప్రయోగంలో భారత్ ప్రపంచ దేశాలకు ఏ మాత్రం తీసిపోకుండా ఒక అడుగు ముందే ఉండటం దేశానికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా వీరబాబు



ఖమ్మం మామిళ్లగూడెం: వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా బత్తుల వీరబాబు నియమితులయ్యారు. సోమవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా రాయల సీతయ్య, కార్యదర్శిగా కుంచపు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు 22 మందితో పాటు 9మంది సభ్యులతో క్రమశిక్షణ కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వీరబాబు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక రాష్ట్ర చైర్మన్ స్వర్ణ కుమార్, కో చైర్మన్ జ్యోతి బస్సు, నాయకులు డేరంగుల బ్రహ్మం, తమ్మిశెట్టి వెంకట్‌నారాయణ, చల్ల హనుమంతరావు, రాంబాబు, తిరుమలరావు, పరుశురాం, డి.రాంబాబు, రామకృష్ణ, లక్ష్మయ్య, రామనాథం, మల్లయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు అభినందన సభ

కామేపల్లి: ఇల్లెందు ఎమ్మెల్యేగా కోరం కనకయ్య అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా ఆయనకు మంగళవారం ముచ్చర్ల గ్రామంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో అభినందన సభను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ప్రజాపాలన సభలు

రఘునాథపాలెం: ప్రజాపాలన గ్రామ సభల్లో భాగంగా మంగళవారం మండలంలోని రఘునాథపాలెం, గణేశ్వరం, చింతగుర్తి, వీవీపాలెం పంచాయతీల్లో సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. దీనికోసం అధికారులు ఏర్పాట్లు చేశారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సలార్
వినోద	హాయ్‌నాన్న
సాయిరాం	డెవిల్
ఆదిత్య	యానిమల్
శ్రీనివాస	సలార్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	28	బచ్చలికూర	3
వంకాయ	56		10
బెండకాయ	60	పాలకూర	3
పచ్చిమిర్చి	46		20
కాకర	76	చుక్కకూర	3
బీర	60		20
దొండ	50	తోటకూర	3
పొట్లకాయ	36		10
నాటు చిక్కుడు	120	గోంగూర	2
గోరుచిక్కుడు	60		10
క్యాబేజీ	24	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	36		10
ఆలుగడ్డ	24	కొత్తిమీర	1
చామగడ్డ	46		30
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	80		20

-ఖమ్మం వ్యవసాయం

కొంగొత్త ఆశలతో..

అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబురాలు

నూతన సంవత్సరం 2024 వేడుకలను సోమవారం ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ వేడుకలను ప్రారంభించారు. మహిళలు ఆహ్వానం పలుకుతూ వాకిళ్లలో ముగ్గులు వేసి ఆకర్షణీయంగా రంగులు దిద్దారు. కేక్‌లను కట్ చేసి, స్వీట్లు పంచుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హిందువులు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కామేపల్లి: తాళ్లగూడెంలో..



కేక్ కట్ చేస్తున్న చిన్నారులు..



స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు



ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం కొత్త బస్టాండ్‌లో..



జిల్లా దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో..



కూసుమంచి: శివాలయంలో పూజలు..



నేలకొండపల్లి: పైనంపల్లి చర్చిలో..



ఖమ్మంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో ఉపదేశం..



గుంటు మల్లేశ్వరస్వామి దేవాలయంలో..



ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో కేక్ కట్ చేస్తున్న మహిళలు..

శుభాకాంక్షల వెల్లువ..

నూతన సంవత్సరం సందర్భంగా మంత్రులకు, నాయకులకు, అధికారులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం సహకారనగర్: సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యులు



ఖమ్మంవన్‌టౌన్: మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



ఖమ్మంరూరల్: మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: ఎస్పీ డీడీ కస్తాల సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న హెచ్‌డబ్ల్యూఓ ఫోరం నాయకులు



ఖమ్మంవ్యవసాయం: డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్యాక్స్ సంఘ ప్రతినిధులు

ఆర్మీ అధికారికి ఘనస్వాగతం



మోటాపురంలో ఆర్మీ అధికారిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నేలకొండపల్లి: పదవీ విరమణ పొంది తన సొంత గ్రామానికి వచ్చిన ఆర్మీ అధికారికి గ్రామస్తులు సోమవారం ఘన స్వాగతం పలికారు. మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన భాగం వెంకటేశ్వర్లు ఆర్మీలో పని చేసి పదవీ విరమణ పొందారు. ఈ మేరకు తొలిసారి గ్రామానికి రావడంతో ఆయన్ను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ రాంబాయి, సొసైటీ ఉపాధ్యక్షుడు గుడిమళ్ల మధు, డైరెక్టర్ బొల్లినేని వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, రావెళ్ల కృష్ణారావు, రంగిశెట్టి వెంకటప్పయ్య, కందిబండ మోహన్‌రావు, శ్రీనివాసరావు, వాసు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ

నేలకొండపల్లి: మండలంలోని ప్రభుత్వ రేషన్ డీలర్ల అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అమరనేని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా తాళ్లూరి వెంకటసత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శీలం సూర్యప్రకాష్‌రావు, పాపినేని రామకృష్ణ, జాయింట్ సెక్రటరీలుగా పొట్టపింజర బోజయ్య, నూకమళ్ల రామదాసు, నోచిన వెంకట్రావ్, కోశాధికారులుగా తేజావత్ దుర్గ, రావెళ్ల ఉదయ్, కార్యవర్గ సభ్యులుగా రాంబ్రహ్మచారి, సూరేపల్లి జీవమ్మ, సలహాదారులుగా పి.సత్యనారాయణ ఎన్నికయ్యారు.

అక్షింతలు అందజేత

ఖమ్మం మామిళ్లగూడెం: అయోధ్య తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాల రామ అక్షింతలను సోమవారం బ్రాహ్మణ బజార్ నరసింహస్వామి దేవాలయం నుంచి ఖిల్లా బజార్, రిక్కాబజార్ ప్రభాత్ టాకీస్ రామాలయంలో అందజేశారు. కాశీ నుండి వచ్చిన నాగసాధువుతో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్ అధ్యక్షతన అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపనినాగ, ఆకుల మురళి, సంతోష్, శేషు, కిషోర్, శ్రీరామపురం చార్యులు, రమేష్, సుధారాణి, ప్రసన్న, ప్రవీణ, విశాలి, మంద సరస్వతి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహావీరుల విజయ దినోత్సవం



నినాదాలు చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: బీమ్ కోరేగావ్ మహావీరుల విజయోత్సవ దినం సందర్భంగా మాల మహానాడుతో పాటు బీఆర్ అంబేడ్కర్ ప్రజా సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సోమవారం జెడ్పీ సెంటర్‌లో ఘనంగా జరుపుకున్నారు. జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్, వీరభద్రం, బసవయ్య, శోభన్‌నాయక్ , సత్యనారాయణ, ప్రభాకర్, పుల్లయ్య, లక్ష్మణరావు, విజయ్, భాస్కర్, శ్రీనివాస్, సుమన్, వెంకన్న, గాదరిబాబు, బాలస్వామి , గోపాల్, గంగాధర్ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధి, భక్తుల వసతుల కల్పనకు కృషి



ప్రమాణ స్వీకారం చేసిన నూతన కమిటీ

ఖమ్మంఅర్బన్: ఖమ్మం 4వ డివిజన్‌లోని అభయ వెంకటేశ్వర నగర్‌లో స్వయంభూ శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన కమిటీ సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది. గతేడాది పాలక వర్గం గడువు ముగియడంతో కొత్త కమిటీని ఎన్నుకోగా ప్రమాణ స్వీకారం అనంతరం కమిటీ బాధ్యులు మాట్లాడారు. ఆలయాన్ని అభివృద్ధి చేయడమే కాక భక్తులకు వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నూతన అధ్యక్షుడిగా బొల్లి కొమరయ్య, ఉపాధ్యక్షులుగా గుగులోతు విజయ, అల్లిక వీరబాబు, పల్లపు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా పురం తిరపయ్య, కోశాధికారి బానోత్ మల్సూర్ నాయక్, గౌరవాధ్యక్షుడిగా మేకల వీరన్న, గౌరవ సలహాదారుడిగా పల్లె బోయిన చంద్రయ్య యాదవ్, అల్లిక అంజయ్య, దండా జ్యోతిరెడ్డి, ప్రచార కార్యదర్శిగా బందు వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో అర్చకులు నరగిరి నాధుని రామాచార్యులుతో పాటు పల్లపు సత్యం, పోలేబోయిన నాగేశ్వరరావు, ఆలేటి రామారావు, రాజ్య లక్ష్మమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

దుప్పట్లు, ఫ్యాన్లు పంపిణీ



దుప్పట్లు, ఫ్యాన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ దంపతులు తదితరులు

రఘునాథపాలెం: మండలంలోని కోటపాడు గ్రామంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళలకు ఫ్యాన్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాతుల రమణ సుధాకర్, గ్రామఅధ్యక్షుడు కొంగరి నరేష్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కొంటే ముక్కల నాగేశ్వరరావు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షుడు బండి రమా, ఎస్‌కె.ఆరీఫ్, ఉపేందర్, చలపతిరావు, చల్ల పుల్లయ్య, కాముని సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు..

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండలో క్రీస్తు కృప ప్రార్థన మందిరం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వృద్ధులకు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంద సంజీవరావు, నిరీక్షణ, నాగమణి, ప్రభాకర్, సుశేషం, శేషయ్య, నరేష్, చంటి, నందు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ డ్రైవర్ల మృతికి సంతాపం

ఖమ్మం సహకారనగర్: రిటైర్డు డ్రైవర్లు ఇద్దరు సోమవారం మృతిచెందగా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు సంతాపం ప్రకటించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఎం.నాగేశ్వరావు(80), ఎండి.ఖాసీం(75)లు అకాల మరణం చెందటం సంఘానికి తీరనిలోటన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి హకీం, జిల్లా కార్యదర్శి టి.పంతులు, నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి ప్రకటించారు.

మత్స్య సొసైటీ మాజీ చైర్మన్ మృతి

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ చైర్మన్ యడవల్లి చంద్రయ్య(55) సోమవారం మృతి చెందాడు. సంఘానికి పలుమార్లు చైర్మన్‌గా వ్యవహరించిన ఆయన సభ్యుల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారు. ఇటీవల జరిగిన మత్స్య సొసైటీ ఎన్నికల్లో కూడా చేసినా ఓడిపోయారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి చెందారు. ఈ మ ఏరకు సర్పంచ్ ఈవూరి సుజాత, ఎంపీటీసీ కనమర్లపూడి పుష్పలతతో పాటు ఈవూరి శ్రీనివాసరెడ్డి, కనమర్లపూడి రాము, యడవల్లి సైదులు, నాగవెల్లి తిరుమలరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

సంక్షేమ రాజ్యం కోసం పనిచేస్తా..

● మంత్రి తుమ్మల



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంవన్‌టౌన్/ ఖమ్మం అర్బన్: తాను ఏ పార్టీలో ఉన్నా ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరంలోని టీడీపీ కార్యాలయంకు వెళ్లిన ఆయన తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తాను దివంగత ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చారని, ఆయన ఆశయసాధన కోసం పనిచేస్తానన్నారు. ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి తన గౌరవం నిలబెట్టిన టీడీపీ శ్రేణులకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, సీతయ్య, నల్లమల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

ఇటీవల అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ నాయకుడు మంజర్లపాటి హనుమంతరెడ్డిని మంత్రి తుమ్మల పరామర్శించారు. సాధు రమేష్‌రెడ్డి, ఎండీ ఖాదర్ బాబా, జలగం రామకృష్ణ, గుడిపూడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: రవన్న యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం ఆవిష్కరించారు. వద్దిరాజు రవిచంద్రను యువసేన బాధ్యులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఎంపీని పూలమాలలు, శాలువాలతో అభిమానులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీ రవిచంద్ర, తదితరులు

డీసీసీబీ ఆధ్వర్యంలో..

ఖమ్మంవ్యవసాయం: డీసీసీబీ క్యాలెండర్‌ను నగరంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వాహణాధికారి అబీద్ ఉర్ రెహమాన్, డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఖమ్మంవ్యవసాయం: డీసీసీబీ కార్యాలయంలో క్యాలెండర్ల ఆవిష్కరణ

స్తంభాద్రి బ్యాంకు...

ఖమ్మంగాంధీచౌక్: స్తంభాద్రి కో–ఆపరేటివ్ బ్యాంకు క్యాలెండర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ ఎర్నేని రామారావు, వైస్ చైర్మన్ వసంత్ పటేల్, బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి వీ సందీప్‌కుమార్, మేనేజర్ సత్యనారాయణ, నల్లమల వెంకటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, నల్లమల ఆనంద్, మందడపు సుధాకర్, సాదినేని జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు గుర్తింపుకార్డులు పొందాలి...

ఖమ్మంఅర్బన్: భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డులో అందరూ గుర్తింపు కార్డులు పొంది సంక్షేమ పథకాలు పొందాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వెంగమాంబ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పీవీకే.శాస్త్రి కార్మికులను కోరారు. నగరంలోని బల్లేపల్లి జయ నగర్ కాలనీలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వెంకన్న, భవన నిర్మాణ కార్మికుల ఐఎఫ్టీయూ అనుబంధం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ పటేల్, టౌన్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కాంపాటి శ్రీను, టౌన్ అధ్యక్షులు కోట రాజు, ప్రధాన కార్యదర్శి, గోసుల అశోక్, వేమూరి ఉపేందర్, ఉబ్బని దాసు, సైదరావు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంఅర్బన్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, ఐఎఫ్‌టీయూ నాయకులు

బౌద్ధక్షేత్రం వద్ద సందడి

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం వద్ద సోమవారం సందడి నెలకొంది. నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. క్షేత్రం చరిత్ర ను అడిగి తెలుసుకున్నారు. సెల్ఫీలు తీసుకుంటూ, ఆటపాటలతో సందడి చేశారు.



సందడి చేస్తున్న పర్యాటకులు